# ఇది ప్రశ్న కాదు

## చావా శివకోటి

ఖాజీపేట రైల్వే జంక్షన్.

కోణార్క రైలు-విజయవాడ వైపుగా వెళ్ళేది-పది నిముషాల వ్యవధిలో స్టేషనులోనికి రాబోతూంది. ప్రయాణికులతో స్టేషను రద్దీగా వుంది. రైలు వస్తూందని మైకులో చెప్పారు.

బోగీల నెంబర్ల ప్రకారం-రిజర్వేషనున్నవాళ్ళు స్టేషనంతా పరపంజుకొని ఎదురుచూస్తున్నారు. బండి స్టేషనులోనికి జారిపోతులా వచ్చి ఆగింది.

ఇది పెద్ద జంక్షన్ కనుక. అన్ని బళ్ళూ దాదాపు పది పదిహేను నిమిషాలు ఆగుతాయి. బోగీలలోని ప్యాసింజర్లు పూర్తిగా దిగేసరికి ఎంతలేదన్నా అయిదు నిమిషాలు పట్టింది.


పోలీస్ ఎస్.ఐ. యాదగిరి రెడ్డి భార్య ఇద్దరు పిల్లల్ని రిజర్వేషన్ బోగిలో కి ఎక్కించి క్రింద నిల్చుని మాటాడుతున్నాడు. పిల్లలిద్దరూ తండ్రి దగ్గరకు రాబోయారు. సీట్లలో కూర్చో మని గద్దించి చెప్పి రెండు ఐస్ క్రీంలు కొని - చెరొకటి ఇచ్చాడు.

హఠాత్తుగా పిస్టల్ పేలిన శబ్దం వినిపించింది.

'ఆ' అని కేకవేసాడు యాదగిరిరెడ్డి. భుజంలో గుండు దూరింది. రక్తం శరీరాన్నంతటా తడిపేస్తోంది. స్టేషనంతా అరుపులూ-పారిపోవడాలూ-పడిపోవడాలూ-తొక్కిసలాటా మొదలయింది. సర్వేసర్వత్రా భయం, ఆందోళన. ఊపిరాడనంత కష్టమైన పరిస్థితి.

'ఏమిటండీ ఇది...' అని యాదగిరెడ్డి భార్య అతన్ని చేరుకునేలోపుగా మరో గుండు-సరిగ్గా ఎదురొమ్ములోకి దూరిపోయింది. ఎంత నిలదొక్కుకొని నిల్చునే ప్రయత్నం చేసినా కుదరలేదు. రక్తపు మడుగులో కుప్పకూలిపోయాడు. యాదగిరి రెడ్డి భార్య-అతన్ని చుట్టేసి భోరున ఏడ్వసాగింది. జనం ఎటు చూసినా పరుగెడుతున్నారు. ఎటో ఎందుకో వారికే తెలీదు. ఇంతలో బ్రిడ్జి కిందనాటుబాంబు ప్రేలింది. ఎక్కడివాళ్ళక్కడ చలనరహితంగా నిల్చుండిపోయారు.

అంతటా అగమ్యం-అందాకా నిశ్శబ్దం. ఒక్క ఆవిడ ఏడుపు ధ్వని తప్ప!



రక్తం మడుగులో గిలగిలా కొట్టుకుని కనుమూసాడు రెడ్డి. అతని భార్యా పిల్లలు మాత్రం ఈ జనారణ్యాన్ని చూసి విస్తుపోతూ శవంగా మారిన రెడ్డిపైబడి హృదయ విదారకంగా ఏడుస్తున్నారు. ఒక పోలీసు ఉద్యోగి-రైల్వే స్టేషన్‌లో వేల మంది సమక్షంలో కాల్చివేయబడడం మొత్తం పోలీసు శాఖకే దిగ్భ్రాంతిని కల్గించింది. ఈ షాక్ నుంచి తేరుకోనకుండానే అన్ని హెడ్ క్వార్టర్ల నుంచి పోలీసు జీపుల్లూ, వ్యానులూ, రైలు స్టేషనుకు బయలుదేరినాయి. ఖాజీపేట రైలు స్టేషను ప్రక్కన ఆగినాయి. వాహనం దిగిన ప్రతివ్యక్తి హుటాహుటిన యాదగిరిరెడ్డి దగ్గరకు చేరుకున్నారు. పోలీసుల హడావుడి-నిల్చునిపోయిన జనంలో చలనాన్ని తీసుకొని వచ్చింది. భయం భయంగా చూస్తూ ఎటెటో పోయారు పరుగులాంటి నడకతో.

'ఇతనే-ఇతనే' అని కేక వినిపించింది దూరంగా.

'కాదు. నేను కాదు' అని వినిపించింది.

చావు బ్రతుకుల పరుగు మొదలయిందక్కడ.

ముందు వ్యక్తి తుపాకీ గుండులా పరుగెడుతున్నాడు.

జనం వెంబడించారు.

కొంత దూరం ఈ రేసు నడుస్తుండగానే ఓ పొగబాంబు పడింది జనం మధ్యలో. అయిదు నిమిషాలదాకా ఆ పొగలో అంతా అయోమయం. ఆందోళన. కేకలు-పరుగులు-పడిపోవడాలూ-పరిస్థితి అంతా దిగ్భ్రాంతితో కొట్టుమిట్టాడింది. రెడ్డిగారి భార్య ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది.

డి.ఐ.జి.గారు కూడా వచ్చారు. చూసారు. ఆఫీషియల్స్ అంతా మాట్లాడుకున్నారు.


శవాన్ని రైల్వే స్టేషన్ నుంచి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విశాఖపట్నం: నాజ్ సినిమాలో మ్యాట్నీ మొదలయింది. రాధా, శైలజా సినిమాకు వచ్చారు. వీరిద్దరూ వుమన్స్ కాలేజీ విద్యార్థినులు. గంట సినిమాగడిచింతరువాత ఓ వ్యక్తి లోనికొచ్చాడు. వీరి వెనకే కూర్చున్నాడు చీకట్లో. ఇంటర్‌వెల్ అయింది. బయటకు వచ్చి కూల్ డ్రింక్స్ త్రాగారిద్దరూ. తిరిగి బెల్ మ్రోగింది. హాలులోకి వెళ్దామనే ప్రయత్నంలో వుండగా "మిమ్మల్ని శ్రీనివాసరావుగారు రమ్మంటున్నారు" అన్నాడతను దగ్గరగా వచ్చి.

శ్రీనివాసరావుగారు శైలజకు బాబాయి. కనుక "ఎక్కడున్నారు?" అని అడిగింది.

"క్రింద" అన్నాడు వినయంగా.

వెంటనే క్రిందకు వచ్చారు ఇద్దరూ. వీరి వెంటనే వచ్చాడతను. థియేటర్ బయటకొచ్చి శ్రీనివాసరావుగారి కోసం చూసారు. జీపు ఒకటి స్టార్టు చేసి వుంది. దాంట్లోనే వున్నాడనుకుని జీపుదాపుకెళ్ళింది. వెనక వస్తున్నతను రాధను అమాంతం ఎత్తి జీపులో పడేసి శైలజ చెయ్యి అందుకున్నాడు. శైలజ చేతిని గుంజుకుని- రక్కింది రెండో చేత్తో. నేలపై పడిపోయింది. జీపు స్పీడుగా వెళ్ళిపోయింది. కనుమరుగైంది. క్రింద పడిన శైలజ చుట్టూరాజనంపోగయ్యారు. ఏమిటి? ఎవరతను? ఏం జరిగింది? అని సవాలక్ష ప్రశ్నలు వేశారు. సమాధానం మానుకుని జీపు వైపుగా చూస్తూ కేకలు వేసింది. ఎవ్వరూ కదలలేదు. పైగా చుట్టూ గుంపు అయ్యారు. ఇక ప్రయోజనం లేదని పోలీసుస్టేషనుకు పరుగెత్తింది పిచ్చిదానిలా. ఎస్.ఐ.వున్నాడు. వివరాలు చెప్పి వలవల ఏడుస్తూ, రాధను రక్షించమని వేడుకుంది. కేసు నమోదు చేసుకుని మనుషుల ఆనవాలు తిరిగి అర్థమయ్యేలా అడిగి పని ప్రారంభించాడు ఎస్.ఐ. ఆయన మెదడులో 363-376-342-109-34 వగైరా సెక్షన్లు గిర్రున తిరిగినాయి. ఆయన పద్ధతి ప్రకారం లిస్టులో వున్న పాత కేడీలను ఈ బాపతు నేరస్తులనూ విచారణ చేసే ప్రయత్నంలో పడ్డాడు. అర్థరాత్రికి క్లూ దొరికింది. సాంబు అనే విద్యార్థి గుంటూరులో జీపు దొంగిలించి విశాఖ వచ్చాడట. అతని ఆనవాలూ శైలజ చెప్పిందీ కలుస్తూండడం మూలాన అతనూ, అతని స్నేహ బృందం ఈ పనిచేసి వుండవచ్చును అని అతని కోసం వెతికే ప్రయత్నంలో పడ్డారు. తెల్లవారింతరువాత ఎస్.ఐ.గారు నియమంగా మనస్సుపెట్టి రాధ కోసం వెతికిస్తుండగానే రాధే ఆటో దిగి పోలీసు స్టేషనులో ప్రవే



శించింది. అలసట-నిస్పృహ-అంతులేని ఆవేదనా- మొఖాన, 'పంటిపైనా గాట్లతో ఎస్.ఐ.గారికెదురుగా వచ్చి కూర్చుని జరిగిందంతా దుఃఖాన్నాపుకుంటూ చెప్పింది. హిల్ కాలనీలో బంధించారట తీసుకెళ్ళి. అక్కడ ముగ్గురు రేప్ చేశారట. ఆమెకు అర్థమైన పేర్లూ వివరాలు కనుక్కుని రాధను హాస్పిటల్‌కు పంపాడు.

డాక్టర్ రిపోర్టు వచ్చింది.

కేసు నమోదు అయింది.

నడిచింది.

రెండో సంవత్సరం మొదటిలో సాక్ష్యాలూ వచ్చినాయి.

అయితే రాధే అసలారోజు ఏమీ జరగలేదనీ సినిమాకే వెళ్ళలేదనీ-ఇంకా ఏదో కథ-వాళ్ళ వకీలు చెప్పమన్నట్టుగా చెప్పింది.

అన్ని ఆధారాలున్నా బెనిఫిట్ ఆఫ్ డౌట్ మీద కేసు కొట్టేసారు.

కేసు ప్రెజంటుచేసిన ఎస్.ఐ.కి నిజంగా మతిపోయింది. ఏమీ చేయలేకపోయాడు.

శైలజ మాత్రం తలబాదుకుని'ఎందుకిలాచేసావ్?'అని నిగ్గదీసింది. 'నేను చెడిపోయానని లోకం భావిస్తే-నాకు పడే శిక్ష, కోర్టులో వాళ్ళకు పడే శిక్షకంటే చాలా పెద్దదే. ఈ న్యాయస్థానాలు సాంఘికంగా మనకేం న్యాయం చేయగలవు? మనకు మనంగా న్యాయం చేసుకోకలేకపోతే బలయ్యేది మనమేగదా!'అంది.

ఆలోచించిన మీదన రాధ అన్న మాటల్లో నిజం కనిపించింది.

**రామాపురం:** ఇరు వర్గాలవారు తలపడి దెబ్బలాడుకుంటున్నారనీ- ఘోరం జరగబోతూందనీ పోలీసు స్టేషనుకు ఓ వ్యక్తి వచ్చి గాబరాగా చెప్పాడు. ఎస్.ఐ.రామకోటి హెడ్‌నూ పదిమంది స్టాఫ్‌నూ తీసుకుని హుటాహుటిన రామాపురం వెళ్ళారు. అప్పటికే ఘర్షణ మొదలయింది. కర్రలు, గొడ్డళ్ళు, బరిసెలు జనం చేతుల్లో కనిపిస్తున్నాయి. స్టాప్ స్టాప్ అని కేకలు వేస్తూ విజిల్ ఊదారు హెడ్‌గారు. ఎవ్వరూ వినిపించుకోలేదు. ఘర్షణ ఆగనూలేదు. ఆ వందల మంది మధ్యకు ధైర్యంగా వెళ్ళి ఆపే ప్రయత్నం చేసాడు ఎస్.ఐ. ఆగలేదు. తలలు పగులుతూ కనిపించినాయి. ఇక లాభం లేదు గాలిలోకి తుపాకీ కాల్చాడు. ఇంతలో ఓ కర్ర వచ్చి ఎస్.ఐ. గారి చేతిని కూడా తాకింది.

'అబ్బా!' అంటూ అక్కడి నుంచి ప్రక్కకు తప్పుకుని పోలీసులపై వారు ఉమ్మడిగా తిరగబడే ప్రయత్నాన్ని ఆపేందుకు - ఫైర్ చేయమన్నాడు. తుపాకులు పేలినాయి.

ఘర్షణ ఆగిపోయింది. గుంపు చెల్లాచెదరయింది. క్షత గాత్రులు మాత్రం మిగిలారు.

కొట్లాటలో-ఇద్దరు చనిపోయారు. పది మందికి గాయా లయినాయి.

పోలీసుకాల్పులవల్ల ఇద్దరికి కాళ్ళలో గుళ్ళు జొర బడినాయి.

మొదట ఎస్.ఐ.ని సస్పెండ్ చేసారు, టెలిగ్రాం ఆర్డరు మీద. కేసులు నమోదయినాయి.

**కోదాడ నుంచి ఖమ్మం వచ్చే లాస్ట్ బస్సు:** ముదిగొండ దాటేసరికి రాత్రి తొమ్మిది గంటలు దాటింది. ముదిగొండకు మూడు కిలోమీటర్ల అవతల మూడు మలుపులున్నాయి రోడ్డులో. అదీ గుట్టల మధ్యన. రెండో మలుపు తిరగగానే ఓ పదిమంది మనుషులు బస్సు కడ్డంగా నిల్చుని ఆపారు. లాస్ట్ బస్సుగదా. ఖమ్మం వెళ్ళేవారే మోనని ఆపాడు డ్రైవర్. ఆపగానే ఓ ఇద్దరు డ్రైవర్ దగ్గరికెళ్ళి బలవంతంగా క్రిందకు దింపారు. మిగిలిన వాళ్ళు బస్సులో జొరబడ్డారు. బస్సులోని ప్రయాణికులలో కలకలం ప్రారంభమైంది. ఒకతను మాత్రం ప్రయాణీకుల్ని ఉద్దేశించి 'మీమీ దగ్గరున్నవన్నీ ఆలస్యం చేయకుండా ఇచ్చేయండి. లేదా బలవంతంగానైనా తీసుకోవాల్సి వుంటుంది' అని.

చాలామంది వెంటనే వున్నమట్టుకు తీసి ఇచ్చారు.

ఓ ఆడకూతురు మూర్ఛపోయింది భయపడి. ఆవిడి చెవి కమ్మల్ని బలవంతంగా గుంజుకొనడంతో ఉలిక్కిపడి లేచి పెద్దగా ఏడ్వసాగింది. ఒకతను ఉంగరాలిచ్చేందుకు ఇష్ట పడలేదు. వేళ్ళు నరికి తీసుకున్నారు. ఆ తరువాత కండక్టర్ సంచీతోసహా అన్నీ వచ్చేసినయి. అంతా పూర్తయిందను కున్న తరువాత బస్సుకు రైట్ చెప్పారు. ఎంత భయపడ్డా డ్రైవర్ బస్సును సరాసరి ఖమ్మం పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చాడు. అరగంట టైం మాత్రం పట్టింది.

ఈ కేసు నమోదు చేసుకొనడానికి జ్యూరిస్‌డిక్షన్ అడ్డ





మొచ్చినా ఎస్.ఐ. సి.ఐ.గారి సలహాతో కేసు నమోదు చేసి పోలీసు బలగంతో స్పాట్‌కు వెళ్ళాడు డ్రైవర్ని వెంట బెట్టుకుని.

ఏమీ కనిపించలేదు.

ఆ వెంటనే ముదిగొండ పోలీసు స్టేషన్ కెళ్ళాడు.

సెంట్రీ కానిస్టేబుల్ తప్ప అక్కడెవ్వరూ లేరు.

సి.ఐ.గారు వచ్చిన సంగతి ఎస్.ఐ. కెళ్ళింది. ఎస్.ఐ. వస్తూ వస్తూ హెడ్‌ను కేకేసుకుని మరీ వచ్చాడు.




అంతా కూర్చుని విషయం చర్చించారు.

ఎలా ప్రొసీడ్ కావాలో నిర్ణయానికొచ్చారు. డిస్పర్స్ అయి పోయారు.

నాల్గు సంవత్సరాలుగా గజ దొంగగా పేరు పొందిన సింహాచలం-రమేష్ ఎస్.ఐ.కి దొరికాడు. అదీ యాక్సి డెంటల్‌గా. కేసుల లిస్టు ఇచ్చి ఒప్పించమన్నారు ఎస్.పి. గారు. అతని చేత కేసులన్నింటినీ-వప్పించే ప్రయత్నం చేశారు.

ఆ ప్రయత్నంలో సింహాచలం స్పృహ కోల్పోయాడు.

ఓ గంట చూసారు.

ఇంకో గంట చూసారు.

తేరుకున్నట్టుగా కనిపించలేదు.

డాక్టర్ వచ్చి ఆస్పత్రిలో చేర్చారు.

మర్నాడు స్పృహ రాకుండానే కన్నుమూసాడుసింహాచలం.

భద్రాచలంలో అందిన మెసేజ్ ప్రకారం - డి.ఎస్.పి. రాంచంద్ర ఫాలో అయ్యాడు. ఆయనతో నల్గురు ఎస్.ఐ.లూ పదిమంది కానిస్టేబుల్సూ వున్నారు. కొండ గుడికి దక్షిణాన వున్న లోతట్టు నీటి బుగ్గ వద్దకు చేరారు. అప్పుడే మనుష్యులు ఖాళీచేసి వెళ్ళిన ఆనవాలు కనిపించింది. మూడు వైపుల నుంచీ వేట ప్రారంభించారు. కూనవరం సరిహద్దుల్లో-ముగ్గురు దొరికారు. ఇద్దరు పారిపోయారు. పారిపోయిన వాళ్ళలో 'సీత' అనే మెడికల్ స్టూడెంట్ కూడా వుంది. వాపస్‌లో ముగ్గుర్నీ కాల్చేసి వాళ్ళ దగ్గర దొరికిన మందు గుండు సామాగ్రీ, రెండు పిస్టళ్ళూ, ఓ స్టెన్‌గన్, రెండు నాటు తుపాకులూ-రికవరీ వ్రాసుకున్నారు.తెల్లవారి పేపరులో వార్త ఇలా వచ్చింది-

'ఎదురు కాల్పులలో ముగ్గురు నక్సలైట్ల మృతి. మందు గుండు సామాగ్రి, మారణాయుధాలు పట్టుబడ్డ వైనం.'

హోంమంత్రి గారి దగ్గర నుంచి ఫోను వచ్చింది.

స్టేషన్ సి.ఐ. రిసీవ్ చేసుకున్నాడు.

'ఖాసిం ఖాన్‌ను బెయిల్‌పై రిలీజ్ చేయండి.' అని మెసేజ్. టౌనులోని అరాచక శక్తులను కస్టడీలోకి తీసుకో మ్మని ఐ.జి.గారి ఆర్డరు. దాని క్రింద అరెస్టయినవారిలో ఈ ఖాసింఖాన్ ఒకడు. ఇతడు కస్టడీలోకి వచ్చిన తరువాత టౌను ప్రశాంతతను అనుభవిస్తోందిప్పుడు. మళ్ళీ వది లెయ్యాలి! ఆర్డరు మరి.

వదిలేశారు. వదిలేసే ముందు ఆనవాయితీగా బెయిలు బాండుపై సంతకాలు చేయించుకున్నారు.

'మనమంటే ఏమిటి వెధవల్లారా!' అన్నట్టుగా చూస్తూ వెళ్ళిపోయాడతను. ఇరవై నాల్గు గంటల వ్యవధిలో మళ్ళీ అల్లర్లు మొదలయినాయి.

'నక్సలైట్లే నిజమైన దేశ భక్తులు'-ఓ మంత్రిగారు బహి రంగ సభలో చెప్పాడు.

అదే సభలో చిన్న గొడవ జరిగింది.

కొందర్ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

స్టేషను కెళ్ళిన తరువాత అదుపులో వున్నవారి వివరాలు సేకరించారు.

ఎవరు ఎవరో పోలీసు శాఖకు అంతుబట్ట లేదు. ఎస్.పి.గార్ని రిఫర్ చేసారు, పరిస్థితినీ, అదుపులో వున్నవార్ని గురించి వివరాలతో.

'మీటింగ్ అయిపోయిందిగదా! **Release them**' అని ఫోను పెట్టేసారు ఎస్.పి.గారు. **Re- lease them** అన్నారు సి.ఐ.గారు ఎస్.ఐ.తో.

శాంతి లాడ్జిపై రైడ్ జరిగింది.

ఓ పన్నెర్గురూ, అయిదుగురు ఆడపిల్లలూ దొరికారు.

అందర్నీ వ్యానెక్కించుకుని పోలీసు స్టేషన్‌కు పట్టుకొచ్చారు. లాడ్జిలో ఇద్దరు యువకులు ఈ ఆడాళ్ళతో కనిపించినా వార్ని పట్టుకు రాలేదు. వార్నింగిచ్చి వదిలేసారు. మరొకతనేమో డి.ఎస్.పి.గారి అబ్బాయి అయిపోవడంతో ఆ గదిలో అసలెవరూ లేనట్టుగా బయటపడ్డారు.

రైటరు కుప్పుస్వామి లాకప్‌లో వున్నవార్ని ఒక్కొక్కర్నే బయటకు పిలిపించుకుని వివరాలు నమోదు చేసు కుంటు న్నాడు.

'నీ పేరు?' అని అడిగాడు ఎదురుగా నిల్చుని పైట జారి పడిపోయినా నిర్లక్ష్యంగా నిల్చుని వున్న అందమైన ఆడ ముద్దాయిని.




'రీటా' అంది స్టేషను టాపువైపుగా చూస్తూ.

'వృత్తి ?'

పగలబడి నవ్వింది.

'చెప్పు చామకోవాలి' అన్నాడు రైటరు కుప్పుస్వామి కోపంగా.

'వ్యభిచారం'

'ఇది నేరం అని తెలిసి ఎందుకు చేస్తున్నావు?'

'బతుకు తెరువుకోసం' అంది తక్కువ.

'ఎంత పొగరు?' అన్నాడు తలొంచుకుని వ్రాసుకుంటూ.

'రైటరుగారూ! ఏమిటో అన్నారు. 'పొగరు' అని కదూ! ఆకలి తీర్చుకోవడంకోసం కాలుచాపి బతుకుతున్నదాన్ని. మీరన్న పదం మా వృత్తికి చాలా దూరంగా వుంటుంది' అంది దగ్గరగా వచ్చి- రైటరు వైపు కఠినంగా చూస్తూ.

'నిజంగా భుక్తి గడవక, దిక్కులేకే చేస్తున్నావా?' అన్నాడు అనుమానంలోపడి. 'అవును. మరి రైటరుగారూ, గతిలేక చేస్తున్నవాళ్ళను పట్టుకుని వళ్ళు కొవ్వెక్కి మా శరీరాలతో ఆడుకునే వాళ్ళను మరి వదిలేస్తున్నారెందుకు?' అంది నవ్వుతూ. ఆ నవ్వులో చాలా అవహేళన కనిపించింది.

కుప్పుస్వామికి ముళ్ళపైన కూర్చున్నట్టుగా అనిపించింది. డస్టు విసిరేసి పారిపోదామనుకున్నాడు. కాని పోలేదు. ఈ జీతం రాళ్ళు లేకపోతే మొత్తం కుటుంబం రోడ్డుపైకి రావాలి. ఇంట్లోని కొందరైనా ఈ వృత్తిలోకి రావాల్సి వస్తుంది బతకాలంటే. లేదా ఏ నుయ్యో గొయ్యో చూసుకోవాలి. అనుకున్నాడు. వొళ్ళంతా చెమటతో తడిసిపోయింది. '**Next**' అన్నాడు.

డాక్టర్ హరీష్, లాయర్ రాంమోహన్, రిటైర్డ్ జడ్జి మందర్‌రాజ్, హైద్రాబాదులో ప్రస్తుతం డి.సి.పి.గా పని చేస్తున్న 'చంద్ర', చిన్ననాటి స్నేహితులు. కల్సి చదివారు. వారనుకున్న ప్రకారం అక్టోబరు పాల్గవ తేదీన హైద్రాబాదులోని అన్నపూర్ణ హోటల్‌లో కలుసుకోవాలి. ఆ ప్రకారమే చంద్ర రూంలు బుక్ చేసి వుంచాడు. కలిసారు.

రాత్రి తొమ్మిది దాటింది.

మన సమాజం-పోలీసు శాఖ మీదకు చర్చ మళ్ళింది!

'ఒక సంఘటన మన ఎదుటనే జరిగిందనుకుందాం. పోలీసు వాళ్ళ బాధ్యత దాని విషయంలో ఎంత వరకు వుంటుంది. ఏ ఏ పరిధిలో వాళ్ళు యాక్టు చేసేందుకు వప్పుకుంటుంది అనే విషయం మనకు అర్థమైతే వాళ్ళు సమాజాన్ని ఏ పరిధిలో రక్షించగలరో మనం ఒక అవగాహనకు రావచ్చు.' అన్నాడు హరీష్.

'అదే నేనూ చెపుతూంట' అన్నాడు చంద్ర.

'ఇదిగో హరీష్! ఓ విషయం అడుగుతాను. వాస్తవం చెప్పు. పోలీసులు ఓ రేపు కేసును పరీక్షార్థం నీ కప్పగించారు. నువ్వు పరీక్షించి రిపోర్టు పోలీసులకిస్తావు. అంతటితో నీ బాధ్యతపూర్తవుతుంది గదా! అయితే నువ్వు వ్రాసిన రిపోర్టు ప్రకారం 'రేప్ జరిగింది' అన్నావనుకో. 'దీన్నే కోర్టు కెళ్ళిం తరువాత నాకసలేం జరగలేదని చెపుతుంది. అలా అమ్మాయి చెప్పడానికి సవాలక్ష కారణాలు సమాజపరంగా వుంటాయి. మరి నువ్వు చెప్పింది కరక్టు అయినప్పటికీ తీర్పుని పక్షాన రాదు

# (సం)బంధం

"వెంకన్నా! ఈరోజు 'ఆడీ' కారు రెడీ చెయ్యమని డ్రైవర్ని, అలాగే అబ్బాయి నవీన్‌ను క్లబ్బునుండి తీసుకు రమ్మని చెప్పు... చౌదరిగారి అమ్మాయిని చూడడానికి వెళ్ళాలి" అంటూ ఖరీదైన డ్రాయింగ్ హాల్‌లోని అతి ఖరీదైన సోఫాలో కూర్చుని, పైప్ పీలుస్తూ, పేపర్ తిరగేస్తున్నాడు ప్రముఖ బిజినెస్ మాగ్నెట్ రాయుడు.

"రంగారాయుడుగారూ!" అన్న పిలుపుతో పేపరు ప్రక్కన పెట్టి, వచ్చిన నడివయస్కుడ్ని, యువకుడ్ని సోఫాలో కూర్చోబెట్టి- "విషయమేమిటి" అడిగాడు వాచీ చూసుకుంటూ.

"నేను ప్రక్క ఊరి జమిందార్ రవిరాజ్‌ను... ఇతను నా కొడుకు మురళి. మా అమ్మాయి సునీత మీ అబ్బాయిని ప్రేమించింది, సంబంధం మాట్లాడదామని వచ్చాం" అన్నాడు ఆశగా ముందుకు వంగి.

"ఓహో! అలాగా... మా పొజిషన్ తెలుసుకునే వచ్చారా. అబ్బాయి స్టేట్స్‌కి వెళ్ళొచ్చాడు... లెక్క పెట్టలేని ఆస్తికొక్కడే వారసుడు. మరి మీ గురించి చెప్పారు కాదు..."

"మా అమ్మాయి గురించి చూడక్కర్లేదు... బంగారు బొమ్మ. పైగా ఎమ్.ఎ. గోల్డ్ మెడలిస్ట్. ఇక మీ ఉద్దేశ్యం, నిర్ణయం చెప్పేస్తే..."

"అమ్మాయి గురించి సరే... అబ్బాయి గురించి తెలుసుగా... టౌనులో నా పేరు మీద లేకపోయినా, రెండు ఏ.సి. థియేటర్లు వాడివే. ఇవికాక బొంబాయి, ఢిల్లీలలో అబ్బాయి పేర ఎనభై లక్షల దాకా డిపాజిట్లు ఉన్నాయి... మరి మీ వివరాలు చెప్పండి" అన్నాడు రాయుడు కూల్‌డ్రింక్ ఆఫర్ చేస్తూ.

"ఆ చెప్తాను. అన్నట్టు ఫ్యాక్టరీస్ గురించి చెప్పారు కాదు!"

"ఆ మర్చేపోయాను... పాలపొడి ఫ్యాక్టరీ, పేపర్ మిల్లు పార్టనర్స్ పేపర్ వరకే... నిజానికి పూర్తిగా మావే! ఇంకా ఓ వలభై ఎకరాల పొలం. ఇప్పుడు చెప్పండి మీరెంత వరకూ ఉన్నారు-" అన్నాడు రాయుడు పైప్ పీలుస్తూ.

"ఆ చెప్తున్నా. నాకు వలభై లక్షలు, పొలం అంతే. కూతురు, కొడుకులకు సమంగా ఇస్తాను..."

"వ్యాట్... ప్లీజ్ స్టాండప్- అండ్ గో ఎవే. ఆఫ్టరాల్ లక్షల మనిషివి, యాభై కోట్ల మనిషితో సంబంధానికి రావడానికెంత ధైర్యం" అన్నాడు విసురుగా లేస్తూ.

"మిస్టర్ రంగారాయుడు, థ్యాంక్యూ ఫర్ యువర్ ఇన్‌ఫర్మేషన్! యు ఆర్ అండర్ అరెస్ట్. అయామ్ ధనంజయ్ ఫ్రమ్ ఇన్‌కమ్‌టాక్స్. ఈ యంగ్‌మాన్ మిస్టర్ భూషన్ ఫ్రమ్ సి.బి.ఐ. ఇప్పటి వరకూ మన సంభాషణంతా రికార్డు చేశారు" అంటూ కార్డు చూపించారు.

ఇంటి సోదా జరుగుతుంటే, రాయుడు నిశ్చేష్టుడై చూస్తుండి పోయాడు.

— వేదుల శ్రీరామశర్మ

గదా!' అన్నాడు రాంమోహన్.

'పిటిషన్ దాఖలు చేసినతనే 'నాకేం జరగలేదు' అంటే న్యాయస్థానం వెలవెలపోతుంది తప్ప న్యాయాన్నివ్వలేదు' అన్నాడు సుందర్ రాజ్.

'మరి అలాటప్పుడు ఘటన జరిగినది మొదలు కేసు నమోదు చేసి పరీక్షలకు పంపి సాక్షుల్ని చూసి కోర్టులో అప్ప గించి తీర్పుదాకా పోలీసు శాఖ చేసే కృషికి అర్థమేమిటి?' అని ఆగి 'డి.సి.పి.గారేం చెపుతారు?' అన్నట్టుగా ఆయన వైపు చూసాడు రాంమోహన్.

'అంటే?' అన్నాడు సిప్ చేయడం పూర్తిచేసిన హరీష్.

'డిపార్ట్‌మెంటుకు పిటిషన్ రావడంతో మొదలయిన కథ నేరస్తుడితో నేరాన్ని వప్పించి ఛార్జి షీటును కోర్టుకప్పగించ డంతో పోలీసు శాఖ నుంచి కాగితం- మనిషీ తప్పుకుంటాడు. ఆ తరువాత మేం బాధ్యతగా చేసేది, చేయగలిగేదీ సాక్ష్యాలు పద్ధతిగా చెప్పించడమే. అయితే కోర్టులలో జరిగే ఆలస్యం, అక్కడ పేరుకుని వున్న అలసట కారణంగా చాలా భాగం న్యాయం గడ్డికరచిపోతూంది. నేరం **prove** చేసేందుకు ఆధారమయిన సాక్ష్యాలు తారుమారయిపోతున్నాయి. కేసు పోతూంది. మరి ఇలా జరిగేప్పుడు చేస్తున్న బేతాళమంతా ఎందుకు? అసలు 'లా' ప్రకారం పోలీసులకున్న **power** ఎంత? ఏమిటది? న్యాయంగా న్యాయవిచారణయితే పోలీసు శాఖది కాదు. నేర ప్రవృత్తిని సమాజం నుంచి వేరు పరచి న్యాయస్థానానికి వప్పగించడం అంటే న్యాయానికీ సమాజా నికీ పోలీసు వారధిలా పనిచేస్తుందన్నమాట. నాకయితే అగమ్యంగా అనిపిస్తూంది' అన్నాడు డి.సి.పి. చంద్ర.

'కాదు అలా కానే కాదు' అన్నాడు డాక్టర్ హరీష్ రెండో రౌండ్ కలుపుతూ.

'మరి?' డి.సి.పి. చంద్ర.

'చెప్తాను. అన్యాయాన్ని పసిగట్టి నిరోధించే శక్తి, అవకాశమూ పోలీసు శాఖకుంది. అయితే ఎంతవరకు అనేదాన్ని న్యాయ శాస్త్రం నిర్ణయిస్తుంది. ఆ పరిధిలో న్యాయవిచారణా భావం వున్నా లేకున్నా తప్పనిసరిగా బాధ్యతాయుతమైన పాత్ర పోలీసుదే. అయితే పోలీసు శాఖ సమాజానికి ఎంతవరకు




ఉపయోగ పడుతూంది? దీని ఆవశ్యకత వుందా? దీని అస్థిత్వం ఎంత? మరి ఇది **Law & Order**ను కాపాడగలదా?'

'ఒక ప్రశ్నకు సమాధానం ఇన్ని ప్రశ్నలంటారా!' అన్నాడు నవ్వుతూ రాంమోహన్.

'**Mr.** హరీష్! నేను చెపుతాను' అన్నాడు సుందర్ రాజ్ గారు, మధ్యలోకి వస్తూ. గ్లాసులో మిగిలిన ద్రవాన్ని ఓ గుటక చేసి మింగి సిగరెట్టు వెలిగించాడు.


'సభ్య సమాజానికి న్యాయం జరిపేందుకే ఈ పోలీసు శాఖ పుట్టింది. సమాజం-న్యాయం-అనేవి రెండు భిన్నమైన విభాగాలు. ఈ భిన్నత్వంలో ఏకత్వం వస్తే న్యాయమైన సమాజం వుంటుంది.


'సమాజపరమైన ఆటుపోట్లు నిలువరించేందుకు పోలీసు శాఖ అవసరం వుంది. అయితే అతి విచిత్రమైన విషయం ఏమిటంటే మనకున్న పోలీసు శాఖ అటానమస్ కాదు. ఏ నిర్ణయమూ అది చేయలేదు. రాజ్యం చేస్తున్నవాడి నిర్ణయా నికి బద్ధురాలై వుంటుంది. ఒక నియంత ఒక ప్రజా నాయకుడు, రాజు, రారాజు- వీరి కనుసన్నల్లో వీరు ఏర్పరచిన హద్దుల్లో మాత్రం అధికారం కలిగి వుంటారు. ఇకపోతే మనం కొన్ని వాస్తవాలను వప్పుకోవాలి. బ్రిటిష్ సాంప్రదాయ ప్రకారం ఇప్పటికీ నడుస్తున్నదీశాఖ. స్వాతంత్ర్యంరాకమునుపు ఈ శాఖకు గుర్తు బ్రిటిష్‌రాణి. ఇప్పుడు మన ముఖ్యమంత్రి లేదా ప్రధాని. ఓ నాయకుడు అధికారంలోకొచ్చి 'నక్సలైట్లను చంపేయండి. మన సమాజాన్ని పీడించేందుకు పుట్టిన కిరాత కులు' అన్నాడు. మరొక నాయకుడు పీఠం మీద నుంచే 'నక్స లైట్లే నిజమైన దేశ భక్తులు' అన్నాడు. పోలీసుల విధి నిర్వహణలో ఇదివరలో చనిపోగా మిగిలినవారు బ్రతికి పోయారు. మరి ఇప్పుడేమో 'వాళ్ళు నిజం దేశ ద్రోహులు. ప్రజా కంటకులు' అంటున్నారు. ఇప్పుడీ మాటకూ పోలీసు పని చేస్తూంది. అంటే ఆ మిగిలిన వాళ్ళు పోతారు. వాళ్ళు చెపుతున్నది సమాజ శ్రేయస్సా? కాదా? ఈ శాఖకు అనవసరం. అసలే స్పృహ దీనికి లేదు. వున్నదల్లా ప్రభుత్వా ధికారం. ఏం చేయమంటే అది చేయడం. దాన్నే విధిగా భావించడం. అలా మాత్రమే వ్యవస్థీకరించబడిందీ శాఖ. దీనిపై ఎందుకు? ఏమిటి? అనే ప్రశ్నలు అనవసరం. దానికి ఆలోచించే జ్ఞానం వున్నా అమలు చేసే **Act** అధి కారం దీనికి బొత్తిగా లేదు. మామూలు మనిషిలా ఆలోచ నల్లోపడి ఎటూ తెగక ఆగిపోవల్సిందే.' అని కలిపిన పూర్తి పెగ్గు నాన్ స్టాప్‌గా రెండు గుక్కల్లో మింగాడు.

'అంటే మీ దృష్టిలో పోలీసులు అనామకులని అర్థమా?' అన్నాడు హరీష్ డి.సి.పి.గారి వైపుగా చూసి నవ్వుతూ, చంద్ర ఉక్రోషపడి- ఏదైనా చెప్పాలని.

రాంమోహన్‌కీ ట్రాక్ నచ్చలేదు.

సుందర్ రాజ్ గారే 'అలా అని కాదు' అని మొదలెట్టాడు సీరియస్ అయి. 'ఎకవుంటు ఆఫీసులో గుమాస్తా వున్నాడు. కాగితాల్ని నడపడం తప్ప సమాజంతో పని వుండదు. పోలీసు శాఖ అలా కాదు. క్రిమినల్ నేచర్ని కంట్రోల్ చేసే విభాగం ఇది. దీనిమూలంగా- ఎవ్వరూ ఊహించనంత మేలు సమాజానికి జరుగుతుంది. ఓ ఉదాహరణ చెపుతాను. ఓ దొంగ వున్నాడు. అతనికి ఓ రాత్రి తాళం వేసిన ఇల్లూ, తాళం వేయని ఇల్లూ, తాళం వేసి గూర్ఖా వున్న ఇల్లూ కనిపించినయి. ఈజీగా వుండే ఛాయిస్ అతను తీసు కుంటాడు గదా. ఈ పోలీసు శాఖపరిధి అలాంటిది. అవకాశం వున్నా నేరం చేయలేని పరిస్థితిని కలిపించేందుకు దోహం చేస్తూంది. దీనికీ ఓ కారణం వుంది. అదేమంటే ఈ శాఖ సమాజానికి దూరంగా వున్నట్టుగా అనిపిస్తుంది. వీరి డ్రస్సూ ఆయుధాలూ ప్రభుత్వ యంత్రాంగం యొక్క అండా మామూలు మనిషికి భయంకళ్లేలా చేసి మానసికంగా జంకు ఏర్పడేట్టుగా చూస్తుంది. వారి పరిధి ఎంతో? వారేం చేయగలరు? అందరికీ అంతుపట్టదు. దొంగల్ని పట్టుకున్నా పోలీసులు **Interrogation** పేరుతో నానా హింసలూ పెట్టి నిజం చెప్పిస్తారు. దీన్ని ఏ **'Law'** ఒప్పుకోదు. కానీ ఈ జరుగుతున్న పరిస్థితి వుంది చూసారూ ఇది భీతిగొల్పడం






మూలాన కొన్ని నేరాలు నివారించ బడతాయి. అయితే ఈ శాఖ నిర్వహణ నిర్వహించే ఉద్యోగి మానసిక స్థితిపైన ఆధారపడి వుంటుంది. అమ్మో ఈ ఎస్.పి.గారు చానా Strict అంటాం. ఎస్.పి. పోస్టు ఎప్పటిదే! మరి ఈ మార్పేమిటి? అంటే Law & Order నిర్వహించడంలో ఉద్యోగి మనస్తత్వం Postకు ఆపాదింపబడి పరిస్థితుల్ని మారుస్తుంది. వున్న పరిధిలోనైనా పద్ధతిగా

వుండదలచినవాడు- నిజంగా బలైపోతు న్నాడు. For Instanceయాదగిరి రెడ్డినే చూడండి. ఎందరు ఎస్.ఐ.లు లేరు మన రాష్ట్రంలో. విధి నిర్వహణ తప్ప- ఎం.ఎల్.ఏ.వాళ్ళతో అతనికి Personalగా వున్న కక్ష ఏమీ లేదు కదా! అందుకే పట్టపగలు పెద్ద రైల్వే కూడలిలో వేలమంది మధ్య కాల్చి చంపబడ్డాడు. ఇది పోలీసు వ్యవస్థ తప్పా?' అని అడిగాడు. జడ్జిగారి ముఖమంతా ఎర్రబడింది. టేబుల్ పై వున్న సీసాను

గ్లాసు సగానికి పైగా వంచుకుని సోడా అక్కర లేకుండానే గటగటా తాగేసి Relax అయ్యే ప్రయత్నం చేసాడు.

డాక్టర్ హరీష్ మాటాడలేదు.

రాంమోహన్ మాత్రం 'పూర్తిగా వాళ్ళ తప్పయితే కాదు' అన్నాడు.

చంద్ర మాత్రం 'డాక్టర్! అసలిప్పుడున్న వ్యవస్థలో పోలీసు ఉద్యోగంలో చేరాలనుకోవడం తప్పు' అన్నాడు.

'No చంద్రా! తొందరపడుతున్నావు. ఉద్యోగాలన్నీ అలాంటివే. సమాజ శ్రేయస్సుకోసం పుట్టినవే' అన్నారు జడ్జిగారు.

'ఎలా?' అన్నట్టు చూసాడు హరీష్.

'సమాజం క్రమబద్ధంగా నడవడానికే గదా ఈ శాఖలన్నీను. అయితే విధి నిర్వహణ విధానంలో మనిషినిపట్టి కొన్ని తేడా లొస్తాయి. న్యాయం చాలా సున్నితమైంది and also very sharp. 'ఇది న్యాయం కాదు. ఇలా జరగ లేదు' అని చాలాసార్లు నేను అనుకున్నాను. కాని సాక్ష్యాలు సరిగ్గాలేక న్యాయానికి న్యాయం చేయలేకపోయాను. చాలా బాధ అనిపించేది. కాని ఏం చేయను. నాకూ న్యాయాన్ని నిర్ణయించేందుకు కూడా ఓ పరిధి వుంది. వృత్తి రీత్యా దానికి నేను బాధ్యుణ్ణి. ఈ సున్నితమైన ట్రాక్కు మీ దగ్గర సమాధానమేమైనా వుందా?' అని ముగ్గురివైపూ చూసాడు.

ఎవ్వరూ మాట్లాడలేదు.

ఎవరి ఆలోచనల్లోకి వారు వెళ్ళిపోతూ కనిపించారు.


నూతన యవ్వనం పొందండి! సంతానవంతులు కండి!



చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!

హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మ వ్యాధులకు అద్భుత చికిత్స!

పోస్టు ద్వారా చికిత్స కలదు!

క్యాంపులు: ప్రతి ఆదివారం "భీమవరం" షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గం. నుండి సాయంత్రం 6-30 గం.వరకు

ప్రతి నెల 1 మరియు 16 తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు

డా. డి.మార్కండేయులు

ఆయుర్వేద భిషక్, సెక్సు & స్కిన్ స్పెషలిస్ట్

పార్కు రోడ్, గుడివాడ—521 301

ఫోన్స్: 522 & 540